హామీలన్నీ నెరవేరుస్తున్నాం


జాతీయ జెండాకు వందనం చేస్తున్న రాంచందర్ నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, కలెక్టర్, ఎస్పీ

- కాంగ్రెస్‌ది ప్రజాప్రభుత్వం
- ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం
- విద్యావ్యవస్థ పటిష్ఠానికి సీఎం రేవంత్ నేతృత్వంలో విప్లవాత్మక మార్పులు
- ప్రజాపాలన వేడుకల్లో ప్రభుత్వవిప్ జాటోతు రాంచందర్‌నాయక్

మహబూబాబాద్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం నడుస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచందర్‌నాయక్ అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన తొలుత పోలీసులచే గౌరవవందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాలపన, రాష్ట్ర అధికారిక గీతాలపన అనంతరం ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నట్లు చెప్పారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రెండు హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్‌దని వెల్లడించారు.

ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలనే మహాలక్ష్మి పథకం..

ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలన్న లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని తీసుకువచ్చినట్లు రాంచందర్‌నాయక్ తెలిపారు. ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించినట్లు పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 55.6 లక్షల మంది ఆర్టీసీ ఉచిత ప్రయాణం చేయగా తద్వారా మహిళలకు 22.79 కోట్ల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. నిరుపేదలు సైతం కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యాన్ని పొందాలన్న లక్ష్యంతో ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు వివరించారు. అంతేకాకుండా కొత్తగా 163 వైద్య చికిత్సలను ఈ పథకంలో చేర్చినట్లు తెలిపారు. జిల్లాలో 10,876 మంది పేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.22.90 కోట్లను ఖర్చు చేశామన్నారు. ఫిబ్రవరి 27న మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500లకే వంట గ్యాస్ కార్యక్రమాన్ని ఆరంభించినట్లు వివరించారు.

జిల్లాలో 59,140 మంది రైతులకు రుణమాఫీ..

ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదని రాంచందర్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో మూడువిడతల్లో 59,140 మంది రైతులకు రూ.516.91 కోట్లు రుణమాఫీ చేసినట్లు చెప్పారు. గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్ అందించడంతో అల్పాదాయ వర్గాల వారికి విద్యుత్ బిల్లు భారం తగ్గిందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సొంతఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రభుత్వం నూతన గృహ నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.

విద్యావ్యవస్థ పటిష్ఠానికి కమిషన్ ఏర్పాటు

విద్యావ్యవస్థను పటిష్ఠ పరచడానికి విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వవిప్ రాంచందర్ నాయక్ అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నామని, ప్రాథమిక పాఠశాలల నుంచి మొదలుకుని విశ్వవిద్యాలయాల వరకు నాణ్యమైన విద్య విద్యాబోధన అందేలా, ఉపాధి కల్పనకు ఒక మిషన్ మోడ్‌లో చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పాఠశాలల ఆరంభం రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థుల కోసం ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. అనంతరం జాతీయ గీతాలపనతో వేడుకలను ముగించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్‌టొప్పో, ఎం.డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, ఆర్డీవో అలివేలు, జిల్లా అధికారులు బి.విశాల్, నర్మద, వరలక్ష్మి, భీమ్లానాయక్, మరియన్న, నరేష్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణి, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, పవన్‌కుమార్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న జాటోతు రాంచందర్‌నాయక్


కలెక్టరేట్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న జాటోతు రాంచందర్‌నాయక్

ఎవరికి వారే!

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబరు 17 : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ నేతృత్వంలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహించి, తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని జరపగా, సీపీఎం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సభలు నిర్వహించి అమర వీరులకు నివాళులర్పించారు. సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, మాస్‌లైన్‌ల ఆధ్వర్యంలో విద్రోహ దినోత్సవాలను జరిపారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, గుగులోతు దస్రూనాయక్, ఖలీల్‌పాషా, గుగులోతు వెంకట్‌నాయక్, అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, సతీష్, ఎమ్డీ హరుణ్, బండారు వెంకన్న, కోడి శ్రీను, నీరుటి సురేష్‌నాయుడు, సల్వాది దిలీప్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతృత్వంలో జాతీయ సమైక్యత వేడుకలు



బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, బానోత్ రవి కుమార్, షేక్, మహబూబ్‌పాషా, బూర్ల ప్రభాకర్, మంగలంపల్లి కన్న, జెరిపోతుల వెంకన్న, కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, మార్నేని రఘు, కిరణ్, అనిఫ్, పుచ్చ రామకృష్ణ, మడత వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం..

బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మోసంగి మురళి, మాధవపెద్ది శశివర్ధన్‌రెడ్డి, రాచకొండ కొమురయ్య, దార ఇందుభారతి, సిరికొండ సంపత్, రేష్మా, వెన్నమల్ల సందీప్, బాలు నాయక్, రమేష్, మల్లం యశ్వంత్ పాల్గొన్నారు.



ఎన్డీ, మాస్‌లైన్‌ల ఆధ్వర్యంలో..


అంబేద్కర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాపంథా నేతలు

- సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లిరవి ఆధ్వర్యంలో విద్రోహదినంగా పాటిస్తూ మహబూబాబాద్ అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిల్లకంటి సూర్యం, ఉమగాని సత్యం, జక్కుల యాకయ్య, సంపత్, పుల్లయ్య, పైండ్ల యాకయ్య ప్రసాద్ వెంకన్న, పాష, రాములు పాల్గొన్నారు.
- ఎన్డీ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి భట్టు చైతన్య ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17ను విద్రోహదినంగా పాటించారు. ఈ కార్యక్రమంలో గుజ్జు దేవేందర్, చారీ హరీష్, నాగరాజు, సోమయ్య, విజయ్, తిరుపతి, అజయ్, నవీన్, రాజు, రవితేజ, అనిల్, పాల్గొన్నారు.
- పులిపాటి ప్రసాద్ ఒకేషనల్ కళాశాలలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు బోనగిరి మధు ఆధ్వర్యంలో విద్రోహదినం సదస్సును

మిగతా 6వ పేజీలో..

'కలప స్మగ్లింగ్ చేస్తే చర్యలు తప్పవు'

గూడూరు, సెప్టెంబరు 17 : అడవులను నరికివేసి, కలప స్మగ్లింగ్ చేస్తే ఎంతటి వ్యక్తులనైనా ఉపేక్షించేది లేదని భద్రాద్రి సర్కిల్ ఫ్లయింగ్ స్క్వాడ్ డీఎఫ్‌వో కృష్ణమాచారి హెచ్చరించారు. గూడూరు అటవీశాఖ రేంజ్ పరిధిలోని మట్టేవాడ సెక్షన్, మట్టేవాడ ఈస్ట్ బీట్ పరిధిలోని నేచరల్ ఫారెస్టును మంగళవారం సందర్శించారు. నీటి కుంటలు, చెక్ డ్యాంలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అడవుల మనుగడకు ముప్పు వాటిల్లితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అడవులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే వనరులని పేర్కొన్నారు. అడవుల ప్రాముఖ్యతను తెలుసుకుని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ఆర్వో మధుసూదన్, డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాసరెడ్డి, గూడూరు రేంజ్ అధికారి సురేష్, మట్టేవాడ సెక్షన్ అధికారి స్వప్న, బీట్ అధికారి చాణక్య, బేస్‌క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

16 కేజీల గంజాయి పట్టివేత

డోర్నకల్, సెప్టెంబరు 17 : ఒడిస్సాకు చెందిన ముగ్గురు వ్యక్తులు గంజాయి రవాణా చేస్తూ పట్టుబడగా వారి వద్ద నుంచి 16 కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్న ఎస్సై వంశీధర్ మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. ఒడిస్సా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన రాంశంకర్ పట్నాయక్, కుమ్మడ చంద్ర ప్రదాన్‌లతో పాటు మైనర్ బాలుడులు ఒడిస్సా నుంచి కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో బయలు దేరారు. వరంగల్‌లో తనిఖీలుజరుగుతున్నాయని తెలుసుకుని డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో దిగారు. డోర్నకల్ మెయిన్ రోడ్డులోని పాతపోలీస్‌స్టేషన్ వద్ద వారు అనుమానస్పదంగా పోలీసులకు కన్పించారు. దీంతో వారివద్ద ఉన్న బ్యాగులను పోలీసులు తనిఖీ చేయగా, అందులో 8 ప్యాకెట్లలో 16 కేజీల ఎండుగంజాయి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సుమారు దీని విలువ రూ.4.8 లక్షల వరకు ఉంటుందని ఎస్సై తెలిపారు. ముగ్గురు నిందితుల నుంచి సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

ఎంజీఎంలో 'ప్లేట్‌లెట్' యంత్రం



- ప్రారంభించిన మంత్రులు పొంగులేటి, సురేఖ
- ఎంజీఎంలో వైద్య సేవలపై ఆరా
- డయాలసిస్ రోగులకు మరో 14 పడకలు

ఎంజీఎంలో రోగులతో మాట్లాడుతున్న మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ

5

వరద బాధితులకు నష్ట పరిహారం

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబరు 17 : ఇటీవల జిల్లాలో కురిసిన భారీవర్షాలు, వరదలు దెబ్బతిన్న గృహాల బాధితుల వివరాలను ఇంటింటి సర్వే ద్వారా సేకరించామని, వాటి ఆధారంగా 1,790 కుటుంబాలకు రూ. 2.18 కోట్లను నష్ట పరిహారం కింద నేరుగా బాధితకుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో ప్రతీరోజు పారిశుధ్యం, వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తడిసిన సర్టిఫికెట్లు తదితర పత్రాల స్థానంలో కొత్తవి జారీ చేసేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సహాయంతో పాటు అనేక స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోస్, వివిధ సంఘాలు వరద బాధితుల కోసం నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రతీ నిత్యం ప్రత్యేక అధికారులు, క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ గ్రామాల్లో సహాయక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ, విద్యుత్ సరఫరా, తాగునీరు అందించడం, అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

మార్కెట్ కుర్చీ ఎవరికో?



- చైర్మన్లను నియమించనున్న ప్రభుత్వం
- కేసముద్రం, తొర్రూరు ఓసీ జనరల్‌కు
- మహబూబాబాద్‌కు ఎస్టీ జనరల్
- పవర్ అంతా ఎమ్మెల్యేల చేతిలోనే..

మహబూబాబాద్ అగ్రికల్చర్, సెప్టెంబరు 17 : జిల్లాలోని మూడు వ్యవసాయ మార్కెట్లలో చైర్మన్ల, కమిటీ ఎంపికలు భర్తీ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. కేసముద్రం, మహబూబాబాద్, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ల చైర్మన్లు, కమిటీ ఎంపికలు తమకు అనుకూలంగా ఉన్న నాయకులనే ఎంపిక చేయడానికి ఎమ్మెల్యేలు కసరత్తు చేస్తున్నారు. కేసముద్రం, తొర్రూరు వ్యవసాయ మార్కెట్లు ఓసీ జనరల్‌కు కేటాయించగా, మహబూబాబాద్ మార్కెట్ మాత్రం ఎస్టీ జనరల్‌కు కేటాయించారు. ఇప్పటికే ఆయా వ్యవసాయ మార్కెట్ల చైర్మన్ల ఎంపికలు గత కొద్దినెలల క్రితమే జరగాల్సి ఉండగా, రాష్ట్రంలో కొత్తప్రభుత్వం కొలువుదీరడంతో కొంత ఆలస్యమైంది. కేసముద్రం మండలానికి చెందిన రాష్ట్రప్రభుత్వ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి సొంత మండలం కావడం చేత కేసముద్రం మార్కెట్ చైర్మన్ ఎంపిక కీలకంగా మారింది.

18 మందితో కమిటీ..

ఆయా వ్యవసాయ మార్కెట్లలతో మార్కెట్ చైర్మన్, కమిటీల పదవీకాలం రెండేళ్లుగా ప్రభుత్వం నిర్ణయించింది. చైర్మన్, వైస్‌చైర్మన్, పదిమంది సభ్యులు, ఇద్దరు వ్యాపారవర్గాల నుంచి సభ్యులు, నలుగురు వివిధ శాఖలకు చెందిన అధికారులు వెరసి 18 మంది కలిసి మార్కెట్ కమిటీగా నియమితులవుతారు. ప్రభు త్వం రెండేళ్ల కాల పరిమితి విధించినప్పటికీ పదవీకాలం ముగిసిన తర్వాత ఆర్నేళ్లు, ఆ తర్వాత మరో ఆర్నేల్లుగా ఏడాది వరకు పొడగింపు చేసుకునే అవకాశం ఉంది.

కేసముద్రం మార్కెట్..

కేసముద్రం మార్కెట్ చైర్మన్ ఎంపిక ప్రతిష్ఠాత్మకంగా మారింది. ఈ కమిటీ ఎంపిక మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ చేతిలో ఉండగా, వైస్‌చైర్మన్ ఎంపిక మాత్రం డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచందర్‌నాయక్ చేతిలో ఉంటుంది. అయితే కమిటీ చైర్మన్‌గా కల్వల సర్పంచ్, మాజీ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, అమీనాపురం గ్రామానికి చెందిన అంబటి మహేందర్‌రెడ్డి చైర్మన్ పదవీకోసం బరిలో ఉన్నారు. కాట్రపల్లి గ్రామానికి చెందిన దస్రునాయక్, బేరువాడకు చెందిన బండారు వెంకన్న, ఉప్పరపల్లికి చెందిన బండారు దయాకర్‌తో పాటు గోవిందాపురానికి చెందిన మాధవపెద్ది రమేష్‌రెడ్డి కూడా మార్కెట్ చైర్మన్ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. పోటీలో ఉన్న దస్రునాయక్ ఎస్సీ, ఎస్టీ కమిషనరేట్‌లో డైరెక్టర్ పదవీ కోసం సైతం ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా గత పది రోజుల క్రితం మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్ ప్రతిపాదించిన ఓ లిస్టును మార్కెటింగ్ కమిషనర్ నుంచి జిల్లా మార్కెటింగ్ అధికారికి అక్కడ నుంచి కేసముద్రం మార్కెట్‌కు విచారణకు వచ్చింది. అయితే కేసముద్రం మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి ఆ లిస్టులో ఉన్న చైర్మన్, వైస్‌చైర్మన్, కమిటీ సభ్యుల వివరాలను విచారణ జరిపి తిరిగి కమిషనరేట్‌కు పంపించారు. ఈ లోపు కాంగ్రెస్‌కు చెందిన ఓ కీలకనేత మరోలిస్టును తయారు చేసి మార్కెటింగ్‌శాఖకు పంపించినట్లు తెలుస్తోంది. దీంతో మార్కెట్ కమిటీ ఎంపిక ఎవరిని ప్రకటించకుండా ఆగిపోయినట్లు సమాచారం. కాగా, కేసముద్రం మార్కెట్ చైర్మన్‌గా గంటా సంజీవరెడ్డి వైపు పార్టీ అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

మహబూబాబాద్ మార్కెట్‌లో...

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ విషయానికొస్తే డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ జాటోతు రాంచందర్‌నాయక్ చేతిలో చైర్మన్ పదవి ఉంటుంది. వైస్ చైర్మన్ పదవి మాత్రం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌కు ఉంటుంది. అయితే మార్కెట్ చైర్మన్ పదవి ఎస్టీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ కావడంతో ఎవరు అంతగా ఉత్సాహం చూపించడం లేదని ప్రచారం జరుగుతోంది. వైస్‌చైర్మన్ పదవికి సైతం ఎవరూ ఉత్సాహం చూపించడం లేదు. డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్‌కు తన సోషల్ మీడియాకు ఇన్‌చార్జ్‌గా ఉన్న గుగులోతు సుధాకర్‌తో పాటు బలపాలకు చెందిన మాలోతు లింగ్యానాయక్, బిక్కునాయక్ కూడ మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ పదవీ ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే లింగ్యానాయక్ రాజకీయ అనుభవం ఉండగా సుధాకర్‌కు చిన్న వయస్సు ఉండడంతో వారి ఇద్దరిలో ఎవరికో ఒకరికి చైర్మన్ పదవీ దక్కేఅవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

తొర్రూరు మార్కెట్ పరిధిలో..

తొర్రూరు మార్కెట్ పరిధిలో మార్కెట్ చైర్మన్ పదవీకి తొర్రూరు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చేతిలోనే ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. వైస్‌చైర్మన్ మాత్రం డోర్నకల్, మహబూబాబాద్, తొర్రూరు ఎమ్మెల్యేలు కలిసి ఎంపిక చేస్తారు. అయితే తొర్రూరు మార్కెట్ చైర్మన్‌గా లోకల్ నాయకుడినే ఎంపిక చేసే అవకాశం ఉంది. వైస్‌చైర్మన్ మాత్రం గతంలో నెల్లికుదురు మండలానికి, ఓసారి నర్సింహులపేట మండలానికి ఇచ్చారు. దంతాలపల్లి మాత్రం అసలే ఇవ్వలేదు. కాగా, చర్లపాలెం గ్రామానికి చెందిన అనుమాండ్ల తిరుపతిరెడ్డి, నరేందర్‌రెడ్డి, కె.అశోక్‌రెడ్డి, గంజి విజయపాల్‌రెడ్డి కూడ చైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. అయితే అనుమాండ్ల తిరుపతిరెడ్డికే అధికంగా చైర్మన్ పదవీ దక్కే అవకాశం కన్పిస్తున్నట్లు సమాచారం. కాగా, తొర్రూరు మార్కెట్ చైర్మన్ పదవీ ఓసీ సామాజికవర్గానికి దక్కుతుందని, బీసీ సామాజికవర్గానికి దక్కడంలేదని తొర్రూరు మండలానికి చెందిన కొందరు బీసీ నాయకులు ఎమ్మెల్యే వద్ద వాపోతున్నట్లు తెలుస్తోంది. ఏదీ ఏమైనా వచ్చే పదిరోజుల్లో మూడు మార్కెట్లకు కమిటీలను నియమించే అవకాశాలు ఉన్నాయి.

ఆదివాసీ పిల్లలకు మెరుగైన విద్య

- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క
- బంగారుపల్లిలో కంటెయినర్ పాఠశాల ప్రారంభం



జ్యోతిప్రజ్వలన చేస్తున్న సీతక్క, ఎంపీ బలరాం, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

కన్నాయిగూడెం, సెప్టెంబరు 17: ఆదివాసీ చిన్నారులకు మెరుగైన విద్యనందించి, వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క పేర్కొన్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని కంతనపల్లి గ్రామ పంచాయతీ పరిధి గొత్తికోయ గూడేమైన బంగారుపల్లిలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసిన కంటెయినర్ పాఠశాలను మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్‌తో కలిసి ఆమె మంగళవారం ప్రారంభించారు. తొలుత మంత్రి సీతక్కకు గొత్తికోయలు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత కంటెయినర్ పాఠశాలను ప్రారంభించిన సీతక్క విద్యార్థులకు పాఠాలు బోధించారు.

ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ.. ఆదివాసీ పిల్లలకు మెరుగైన విద్యనందించే లక్ష్యంతో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా బంగారుపల్లిలో రూ.13.50లక్షలతో కంటెయినర్ పాఠశాలను ఏర్పాటు చేసిందన్నారు. బడులకు భవనాలను నిర్మించుకునేందుకు అటవీ శాఖ అనుమతులు ఇవ్వకపోతుండటం వల్ల ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను నిర్మించలేకపోతున్నామని, ఈ క్రమంలోనే బంగారుపల్లిలో కంటెయినర్ పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కంటైనర్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ విధానాల వల్ల గడిచిన పదేళ్ల కాలంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, వందలాది పాఠశాలలు మూత పడ్డాయని విమర్శించారు. గాడి తప్పిన విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు రేవంత్ నేతృత్వంలో తమ సర్కారు విశేష కృషి చేస్తోందన్నారు. ఎన్నికల హామీ మేరకు సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ములుగు కలెక్టర్ దివాకర, ఓఎస్డీ మహేష్‌బాబా సాహెబ్ గీతె, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ఆర్డీవో కె.సత్యపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న మంత్రి సీతక్క

ఆల్ ఇండియా కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా దామోదర్



కాజీపేట జంక్షన్, సెప్టెంబరు 17: ఆల్ ఇండియా కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా హనుమకొండకు చెందిన సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ నియమితులయ్యారు. బుధవారం ఢిల్లీలో జరిగిన సమావేశంలో సంస్థ జాతీయ అధ్యక్షుడు అనంత్‌శర్మ దామోదర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడిగా పని చేస్తున్న దామోదర్‌ను కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సీనియర్ సెక్రటరీగా కూడా బాధ్యతలు అప్పగించారు. 30 ఏళ్లుగా దామోదర్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, వినియోగదారుల చైతన్య సదస్సులు, ఆహార పదార్థాల కల్తీ నియంత్రణకు, టెస్ట్ చెక్‌లు, తూనికలు, కొలతల మోసాల్లో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ అనేక అవార్డులు, ప్రశంసా పత్రాలు పొందారు.

కేయూ ప్రీ పీహెచ్‌డీ పరీక్ష ఫీజు గడువు 1

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 17: కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ, ఇంజనీరింగ్, లా, సోషల్‌సైన్స్, ఆర్ట్స్, సైన్స్, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎడ్యుకేషన్‌తో పాటు అన్ని విభాగాల్లో పీహెచ్‌డీ మొదటి దఫా లిస్టులో 2021-22 ఏడాదికి అడ్మిషన్లు పొందిన అభ్యర్థులందరూ అక్టోబరు 1 వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ప్రీ పీహెచ్‌డీ పరీక్షల ఫీజులు చెల్లించుకోవాలని కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి పీఎస్ఎల్ సౌజన్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.250అపరాధ రుసుంతో అక్టోబరు 15 వరకు ఫీజులు చెల్లించుకోవాలని వివరించారు. ధృవపత్రాలు, ఇతర పీహెచ్‌డీ అడ్మిషన్ల జాయినింగ్ రిపోర్టులతో ఫీజులు చెల్లించుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌లో చూడాలని స్పష్టం చేశారు.

పీహెచ్‌డీ ఇంటర్వ్యూలను మళ్లీ నిర్వహించాలి

రిజిస్ట్రార్ చాంబర్‌లో ఆశావహుల నిరాహార దీక్షలు



కేయూ క్యాంపస్, సెప్టెంబరు 17: కాకతీయ యూనివర్సిటీ పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఇంటర్వ్యూలు మళ్లీ నిర్వహించి ఆశావహులకు న్యాయం చేయాలని విద్యార్థులు రిజిస్ట్రార్ చాంబర్‌లో నిరసన దీక్షలు చేపట్టారు. మంగళవారం కేయూ రిజిస్ట్రార్ చాంబర్‌లో ఏబీఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మంద నరేశ్ నేతృత్వంలో నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మంద నరేశ్ మాట్లాడుతూ.. ఆరోగ్య, కుటుంబ సమస్యలతో కేయూలో జరిగిన పీహెచ్‌డీ ఇంటర్వ్యూలకు హాజరు కాని అభ్యర్థులకు మళ్లీ ఇంటర్వ్యూలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇంటర్వ్యూల్లో మెరిట్ ఆధారంగానే పీహెచ్‌డీ సీట్లను కేటాయించి న్యాయం చేయాలని అన్నారు. ఇంటర్వ్యూలకు రాని అభ్యర్థులకు పీహెచ్‌డీ అడ్మిషన్లు రాకపోవడంతో అభ్యర్థులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూలు మళ్లీ నిర్వహించిన అందరికీ న్యాయం చేయాలని వర్సిటీ అధికారులను డిమాండ్ చేశారు. కాగా, మంద నరేశ్ చేపట్టిన దీక్షల వద్దకు రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి, సోషల్ సైన్స్ డీన్ మనోహర్, పరీక్షల నియంత్రణాధికారి శ్రీ రామోజు నరసింహచారి తదితరులు వచ్చి చర్చలు జరిపారు. ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో దీక్షలు విరమించారు. ఈ దీక్షల్లో పీహెచ్‌డీ ఆశావాహులు, పరిశోధకులు పాల్గొన్నారు.



కేఎంసీలోని అంతర్గత రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు, తదితరులు

ఎంజీఎంలో అందుబాటులోకి ప్లేట్‌లెట్ యంత్రం


● ప్రారంభించిన మంత్రులు పొంగులేటి, సురేఖ ● ఎంజీఎంలో వైద్య సేవలపై ఆరా ● డయాలసిస్ రోగులకు మరో 14 పడకలు

వరంగల్ మెడికల్, సెప్టెంబరు 17: ఎంజీఎం ఆస్పత్రిలో రూ.41లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సింగిల్‌డోనర్ ప్లేట్‌లెట్ కౌంట్ మెషిన్‌ను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు ఆస్పత్రిలోని పలు విభాగాలైన ఔట్ పేషంట్, ఆరోగ్యశ్రీవార్డు, క్యాజువాలిటీ విభాగాలను సందర్శించి రోగులతో నేరుగా మాట్లాడి అందిస్తున్న సేవలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. వంటశాలను సందర్శించి రోగుల కోసం తయారు చేస్తున్న భోజనాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ప్రాణాంతకమైన డెంగీ వ్యాధి వల్ల రక్తంలో ప్లేట్‌లెట్లు తగ్గుతాయని, ఎస్‌డీపీ మెషిన్ ఏర్పాటుతో ఈ సమస్య తీరుతుందన్నారు. సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్ సేకరించేందుకు ప్రయివేట్ ఆస్పత్రిలో రూ.12వేలు ఖర్చు చేయాల్సి ఉంటుందని, కానీ ఎంజీఎం ఆస్పత్రిలో ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలోని పీఎంఎస్ఎస్‌వై ఆస్పత్రిలో 14పడకలకు అప్‌గ్రేడ్ చేసి డయాలసిస్ సెంటరును మంత్రులు ప్రారంభించారు. అదనంగా 10 డయాలసిస్ పడకల యూనిట్లను మంజూరు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా కాకతీయ మెడికల్ కళాశాలలో రూ.3.45కోట్ల వ్యయంతో నిర్మించే అంతర్గత రోడ్ల పనులను మంత్రులు ప్రారంభించారు. అనంతరం పీడియాట్రిక్ సర్జరీ విభాగంలో పిల్లల తల్లిదండ్రులకు కల్పిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, కలెక్టర్ డాక్టర్ సత్యశారద, మునిసిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ మురళి, ఆర్ఎంవోలు మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ విభాగాన్ని తనిఖీ చేసిన ఎంపీ కావ్య



తనిఖీ చేస్తున్న ఎంపీ కావ్య

వరంగల్ మెడికల్, సెప్టెంబరు 17: వరంగల్ ఎంజీఎంలోని ఫార్మసీ విభాగాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖతో కలిసి ఎంజీఎం ఆస్పత్రికి చేరుకున్నారు. అక్కడ ఓ రోగి బంధువు తనకు మందులు ఇవ్వడం లేదన్న విషయాన్ని మంత్రులు, ఎంపీ దృష్టికి తీసుకొచ్చాడు. వెంటనే స్పందించిన ఎంపీ కడియం కావ్య రోగిని తీసుకొని నేరుగా ఎంజీఎం ఆస్పత్రిలోని ఫార్మసీ కేంద్రానికి చేరుకొని పేషెంట్లకు ఇస్తున్న మందులను పరిశీలించారు. స్టాక్ వివరాలను, రిజిస్టర్‌ను పరిశీలించారు. సుమారు మూడు నెలలుగా మెడిసిన్స్ అందుబాటులో లేకపోయినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఫార్మసీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంజీఎంలో కనీసం పెయిన్ కిల్లర్స్ కూడా అందుబాటులో లేకపోవడం ఏమిటని ఎంపీ ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి తప్పులు పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. వైద్యాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు

ఎంజీఎం అధికారులతో వరంగల్ కలెక్టర్ సమీక్ష

వరంగల్ మెడికల్, సెప్టెంబరు 17: ఎంజీఎం ఆస్పత్రిలోని అన్ని విభాగాల అధిపతులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఆస్పత్రి అభివృద్ధికి అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. ఎంజీఎంలోని డెర్మటాలజీ విభాగాన్ని పీఎంఎస్ఎస్‌వై సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, కేఎంసీ హనుమకొండలోకి మార్చాలని ఆదేశించారు. ఎంజీఎం ఫార్మసీ, స్టోర్ విభాగానికి సంబంధించిన వివరాలు తీసుకొని సంబంధిత అధికారులతో బుధవారం కలెక్టరేట్‌కు రావాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో నిర్వహిస్తున్న షాపుల అనుమతుల గురించి వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



అక్టోబరు 2వరకు 'స్వచ్ఛతా హి'

షెడ్యూల్ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

కాశిబుగ్గ, సెప్టెంబరు 17: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా హి సేవా -24 కార్యక్రమాల నిర్వహణకు కేంద్రం ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు చేపట్టాల్సిన ప్రచార, పారిశుధ్య కార్యక్రమాల వివరాలను అధికారులు ప్రకటించారు. 'స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత'ను 2024 థీమ్‌గా ప్రకటించారు. గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, అవగాహన, పాఠశాలలు, అంగన్‌వాడీ తదితర కేంద్రాల్లో శ్రమదానం, ఇంటింటికి దోమల నివారణ చర్యలు చేపట్టనున్నారు. అలాగే మరుగుదొడ్ల నిర్మాణాలు ప్రారంభం, యువతకు క్రీడాకార్యక్రమాలు, తాగునీటి ట్యాంకుల క్లోరినేషన్, స్వచ్ఛ సాంస్కృతిక కార్యక్రమాలు, మురుగు కాల్వల్లో చెత్త తొలగింపు, ఇంకుడు గుంతల నిర్మాణం, తడి, పొడిచెత్తపై అవగాహన కల్పించనున్నారు. గ్రామసభలు, వైద్య పరీక్షల నిర్వహణ, పారిశుధ్య అవగాహన ప్రదర్శనలు, పారిశుధ్య సిబ్బందికి సన్మానం, స్వచ్ఛత ప్రతిజ్ఞ, బహుమతుల ప్రదానోత్సవం జరగనుంది.

రోజువారీ కార్యక్రమాలిలా..

- 17న మానవహారాలు, ప్రతిజ్ఞ, చెత్త సేకరణ డబ్బాల ఏర్పాటు.
- 18న వివిధ వర్గాల భాగస్వామ్యంతో సామూహిక పారిశుధ్య కార్యక్రమం
- 19, 20న మొక్కలు నాటడం, ప్రతీ ఇంట అవగాహన, నీటి వనరుల శుద్ధీకరణ
- 21, 22, 23న మొక్కలు నాటడం, ఇంటింటి ప్రచారం, విద్యార్థులతో మానవహారాలు, వ్యర్థాల తొలగింపు.
- 24న ప్రత్యేక పారిశుధ్య పనులు
- 25న ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ సంచుల వాడకంపై ప్రచారం.
- 26న స్వచ్ఛ ఆహార వినియోగంపై కళా ప్రదర్శనలు
- 27న యాత్ర, పర్యాటక స్థలాల్లో పారిశుధ్య పనులు, పోటీల నిర్వహణ
- 28న సఫాయి కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు
- 29న సఫాయి మిత్ర సురక్ష శిబిరం, వైద్య, ఆరోగ్య పరీక్షల నిర్వహణ.
- 30న స్వచ్ఛతపై ప్రతిన, మానవహారాల ఏర్పాటు, మొక్కలు నాటడం, కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటు.
- అక్టోబరు 1న సంపూర్ణ స్వచ్ఛత పట్టణంగా ప్రకటన.
- 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛభారత్ దివస్ నిర్వహణ. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంతో మారిన ప్రదేశాల గుర్తింపు. కార్మికులకు సత్కారం.

తోడేళ్లగూడెంలో యువతి ఆత్మహత్య



కల్యాణి (ఫైల్)

డోర్నకల్, సెప్టెంబరు 17: అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపం చెందిన ఓ యువతి ఎలుకల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన తోడేళ్లగూడెంలో మంగళవారం చోటు చేసుకుంది. ఏఎస్సై కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం. తోడేళ్లగూడెం గ్రామానికి చెందిన పిట్టల ఉపేందర్ కుమార్తె కల్యాణి (21) డిగ్రీ వరకు విద్యనభ్యసించింది. అనారోగ్యం కారణంగా పెళ్లి సంబంధాలు కుదరకపోవడంతో మనస్తాపం చెందిన కల్యాణి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈనెల 15న ఎలుకల మందు తాగింది. కొంతసేపటి తర్వాత ఇంటికి వచ్చిన కుటుంబసభ్యులకు మందు వాసన రావడంతో వెంటనే కల్యాణిని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. కల్యాణి తండ్రి ఉపేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.



వర్సిటీ ఎదుట నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నేతలు వెంకట్‌రెడ్డి, తదితరులు

సెప్టెంబరు 17 తెలంగాణ విద్రోహ దినమే..

పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మొగిళి వెంకట్‌రెడ్డి

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 17: సెప్టెంబరు 17 తెలంగాణ విద్రోహ దినమేనని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మొగిళి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం కేయూ మొదటి గేటు ఎదుట పీడీఎస్‌యూ వర్సిటీ కార్యవర్గం ఆధ్వర్యంలో సెప్టెంబరు 17 విద్రోహ దినాన్ని పాటిస్తూ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మొగిళి వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడారు. 1948 సెప్టెంబరు 17ను విలీన దినమని, విమోచన దినమని పిలుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని చెప్పారు. నిజాంకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణాలు కోల్పోయాని గుర్తు చేశారు. సెప్టెంబరు 17 విద్రోహ దినమేనని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. వర్సిటీలకు వీసీలను నియమించాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు వర్సిటీలకు నూతనంగా అనుమతులను ఇచ్చి విద్యను ప్రైవేట్‌పరంగా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నేతలు రాచకొండ రంజిత్, మర్రి మహేశ్, అర్జున్, జీవన్, రాజ్‌కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్‌యూ నేతృత్వంలో..

డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (డీఎస్‌యూ) నేతృత్వంలో మంగళవారం కేయూ మొదటి గేటు ఎదుట మంగళవారం తెలంగాణ విద్రోహ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో డీఎస్‌యూ రాష్ట్ర కన్వీనర్లు శ్రావణ్, గణేశ్‌లు హాజరై మాట్లాడారు. సెప్టెంబరు 17 ముమ్మాటికీ తెలంగాణ విద్రోహ దినమేని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌యూ హనుమకొండ కన్వీనర్ ఉప్పుల శివ, నాయకులు శరత్, నరేందర్, మహేశ్, చరణ్, అశోక్, దేవేందర్, రక్షత్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ గురుకుల డిగ్రీ కళాశాల సాధికారత సంఘం ఆధ్వర్యంలో నిరసన



నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న మహిళ గురుకుల అధ్యాపకులు

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 17: తెలంగాణ గురుకుల డిగ్రీ కళాశాల సాధికారత సంఘం (టీఆర్‌డీఈసీఏ) ఆధ్వర్యంలో మహిళ అధ్యాపకులు మంగళవారం శాంతియుత నిరసన దర్నా చేపట్టారు. ఐదు సొసైటీల నేతృత్వంలో నిర్వహిస్తున్న గురుకులాల్లో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీఆర్‌డీఈసీఏ అధ్యక్షురాలు డాక్టర్ టి. సాంబలక్ష్మి మాట్లాడుతూ.. గురుకుల కాలపట్టికలో శాస్త్రీయత అవసరమని చెప్పారు. గురుకుల కళాశాలలు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న గురుకుల కళాశాలల్లో విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవని చెప్పారు. తమకు యూజీసీ పే స్కేల్ ఇప్పించాలని, నైట్ స్టే డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని, 010 పద్దుతో జీతాలు ఇప్పించడంతో పాటు ఆరోగ్య కార్డులను అందచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పద్మ, ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు.

మట్కా నిర్వాహకురాలి అరెస్టు

రూ.24వేల నగదు స్వాధీనం

వరంగల్ క్రైం, సెప్టెంబరు 17: వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిష్టియన్ కాలనీలో మట్కా నిర్వాహకురాలిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో క్రిష్టియన్ కాలనీకి చెందిన జి.శ్రీలత నిరుపేదలకు ఆశలు చూపించి మట్కా నిర్వహిస్తోంది. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ సీఐ కె.శ్రీధర్ మంగళవారం తన సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. రూ.24వేల నగదు స్వాధీనం చేసుకుని శ్రీలతను అరెస్టు చేశారు. అరెస్టు చేసిన శ్రీలతను విచారణ నిమిత్తం మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించారు.

విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి



జాతీయ జెండా ఎగరవేస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి

బాలసముద్రం, సెప్టెంబరు 17: సెప్టెంబరు 17న తెలంగాణ విలీన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా స్వాతంత్ర్య దినోత్సవంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో సెప్టెంబరు 17 తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను భిక్షపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యంశాల్లో చేర్చి నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. 4,500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు తెలంగాణ సాయుధ పోరాటంలో రక్తాన్ని చిందించి నేలకొరిగిన చరిత్ర ప్రజలకు తెలుసన్నారు. పోరాటంలో అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని భిక్షపతి కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి నెదునూరి జ్యోతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, అశోక్, స్టాలిన్, తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, మునిగాల భిక్షపతి, కొట్టెపాక రవి, వెంకటరమణ, మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పోరాటంపై అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలి

● ఐనవోలు: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రపై బీజేపీ ఆర్ఎస్ఎస్ చేస్తున్న అసత్య అబద్ధ ప్రచారాలను తిప్పికొట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి పిలుపునిచ్చారు. ఐనవోలులో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టులు నెలకొరిగి, 3,500 గ్రామాలను విముక్తి చేసి నైజాం మెడలు వంచి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్యద్వారా తెలంగాణకు విముక్తి జరగలేదన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బీజేపీ, ఆర్ఎస్ఎస్ హిందూ ముస్లిం మధ్య యుద్ధం జరిగిందనే అసత్యాన్ని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎందరో బలిదానాలతో తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని పింఛన్ కోసం దరఖాస్తు చేసుకుంటే కేంద్రంలోని ఎన్డీఏ, బీజేపీ ప్రభుత్వాలు తిరస్కరించడం ద్వంద్వనీతికి నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర నాయకులు ఆదరి శ్రీనివాస్, నద్దునూరి అశోక్, స్టాలిన్, జిల్లా నాయకులు మునిగాల భిక్షపతి, మంద సుమన్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఐజాక్ ప్రభాకర్‌ను సన్మానిస్తున్న లైబ్రరీ ఉద్యోగులు

వర్సిటీ లైబ్రరీ ఇన్‌చార్జ్‌గా ఐజాక్ ప్రభాకర్ బాధ్యతలు

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 17: కాకతీయ యూనివర్సిటీ ప్రధాన లైబ్రరీ ఇన్‌చార్జిగా పీఏ ఐజాక్ ప్రభాకర్‌ను నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు అందుకున్న ఐజాక్ ప్రభాకర్ లైబ్రరీలో బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఐజాక్ ప్రభాకర్‌ను వర్సిటీ లైబరీ ఉద్యోగులు సంఘం నేతల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం, శాలువ అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ మెంబర్ ఇన్‌చార్జి ప్రొఫెసర్ జి.షమిత, జావీద్, ఉప్పుల రాజు, చంద్రమోహన్ పాల్గొన్నారు.

కేయూ ఎంఈడీ రెండో సెమిస్టర్ పరీక్షలు షురూ..

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 17: కాకతీయ యూనివర్సిటీ పరిధిలో మంగళవారం ఎంఈడీ రెండో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. వర్సిటీ క్యాంపస్‌లో జరిగిన పరీక్షల నిర్వహణ తీరును కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రణధీర్‌రెడ్డిలు పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని వారు తెలిపారు.



ఎంఈడీ పరీక్షలను పరిశీలిస్తున్న కంట్రోలర్ శ్రీరామోజు నరసింహచారి తదితరులు

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబరు 17 : జిల్లాలోని అన్ని మండలకేంద్రాల్లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

• తొర్రూరు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో నరసింహరావు, తహసీల్ ఆఫీస్‌లో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి, ఆర్డీవో నరసింహరావు, ఆర్టీసీ డిపోలో మేనేజర్ పద్మావతి, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పల్లె కుమార్, పూసల శ్రీమాన్, కుమార్, రాజేష్, శేఖర్, నవీన్, శివ పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ముగింపు ఉత్సవాల సందర్భంగా అమరవీరులకు ఘనంగా నివాళ్లర్పించగా బొల్లం అశోక్, ఎండి.యాకూబ్, శ్రీనివాస్, సోమిరెడ్డి, సాంబయ్య, సాయిమల్లు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ప్రజాపాలన వేడుకలను పురస్కరించుకుని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సోమ రాజశేఖర్, పెదగాని సోమయ్య, మేకల కుమార్, మేరుగు మల్లేశం పాల్గొన్నారు.

• కంటాయపాలెం, గుర్తూరు, అమ్మాపురం, గోపాలగిరి గ్రామాల్లో అమరవీరులస్థూపాలకు సీపీఎం పార్టీ నాయకులు పుష్పాంజలి ఘటించి నివాళ్లర్పించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్, యాకూబ్, డోనక దర్గయ్య, మార్క సాంబయ్య, కొత్త వెంకట్‌రెడ్డి, ఎనమాల ప్రమీల, శైలజ, సతీష్ పాల్గొన్నారు. మాటేడు, చర్లపాలెం, వెలికట్టే, హరిపిరాల, గుర్తూరు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింగరావు, ఎంపీవో పూర్ణచందర్, తుమ్మ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

• మరిపెడ తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సైదులు, మండల పరిషత్ ఆఫీసులో ఎంపీడీవో విజయ, మునిసిపల్ ఆఫీస్‌లో చైర్‌పర్సన్ సింధూర కుమారి, పీఏసీఎస్‌లో చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాజ్‌కుమార్‌గౌడ్, ఎస్సై సతీష్‌గౌడ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.


తొర్రూరు ఆర్డీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో నరసింహరావు

• చిన్నగూడూరు మండల పరిషత్, నూతన మంచ్యతండా గ్రామపంచాయతీలో ఎంపీడీవో రామారావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

• దంతాలపల్లి తహసీల్దార్, మండల పరిషత్, పోలీస్‌స్టేషన్‌తోపాటు పలు జీపీల్లో జెండాలను ఆవిష్కరించారు. ఎంపీడీవో విక్రమ్, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, అధికారులు పాల్గొన్నారు.

• పెద్దవంగర తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.మహేందర్, మండల పరిషత్‌లో ఎంపీడీవో వేణుమాధవ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై క్రాంతికిరణ్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం రమణాచారి, పెద్దవంగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, బీజేపీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులురంగు రాములు, జీపీలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

• గార్ల తహసీల్ ఆఫీస్‌లో తహసీల్దార్ కె.రవీందర్, ఎంపీడీవో కార్యాలయంలో మంగమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జీనత్‌కుమార్, సొసైటీలో చైర్మన్ వడ్లముడి దుర్గాప్రసాద్, ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ హన్మంతరావు, వ్యవసాయ కార్యాలయంలో అధికారి కె.రామారావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో విద్రోహదినం నిర్వహించగా ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సక్రు, గణేష్, మాన్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

• బయ్యారం తహసీల్ ఆఫీస్‌లో తహసీల్దార్, మండల పరిషత్‌లో ఇన్‌చార్జ్ ఎంపీడీవో దైవదినం, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రవికుమార్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో రాంజీనాయక్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు మండల కేంద్రం లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లర్పించారు. సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహదినమేనని పేర్కొన్నారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో వెంకటేశ్వర్లు, బిక్షం, సూర్యం, వీరభద్రం, రాకేష్, నాగేశ్వర్‌రావు, యాక య్య, సత్యం, లచ్చయ్య, వెంకన్న, నాగరాజు, నాగేందర్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సెప్టెంబర్ 17 దినోత్సవానికి కమ్యూనిస్టులే వారసులని సీపీఎం జిల్లా కార్య వర్గ సభ్యులు మండ రాజన్న పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మధు, వెంకన్న, యాకూబ్, చంటి, రాజేశ్వర్‌రావు, మోహన్, భద్రయ్య, తిరుపతిరావు పాల్గొన్నారు.

• డోర్నకల్ తహసీల్‌ఆఫీస్‌లో తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి నరసింహమూర్తి, మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ వాంకుడోతు వీరన్న, జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం బండి నరసింహరావు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాజేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

• కేసముద్రం తహసీల్ ఆఫీస్‌లో తహసీల్దార్ దామోదర్, మండల పరిషత్‌లో ఎంపీడీవో ఉదయశ్రీ, వ్యవసాయ కార్యాలయంలో ఏవో వెంకన్న, మార్కెట్‌లో ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు, విలేజ్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కేసముద్రం అమరవీరుల స్థూపం వద్ద ఎన్డీ నాయకులు శివ్వారపు శ్రీధర్, భట్టు నాగేశ్వర్‌రావు, కొట్టం అంజయ్య, ఎండి.మదార్, ఎడ్ల మల్లయ్య, బొమ్మగాని వెంకన్న, బట్టమేకల రాజుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.

• కొత్తగూడ మండల పరిషత్‌లో ఎంపీడీవో రవీంద్రప్రసాద్, తహసీల్ ఆఫీస్‌లో తహసీల్దార్ రమాదేవి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

• నెల్లికుదురు తహసీల్ ఆఫీస్‌లో తహసీల్దార్ కె.రాజు, మండల పరిషత్‌లో ఎంపీడీవో బాలరాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సీహెచ్.రమేష్‌బాబు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

• గూడూరు తహసీల్ ఆఫీస్‌లో ఇంచార్జ్ తహసీల్దార్ కోమల, మండల పరిషత్‌లో ఎంపీడీవో వీరస్వామి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ బాబురావు, బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గజ్జి మల్లేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

• నర్సింహులపేట తహసీల్ ఆఫీస్‌లో తహసీల్దార్ నాగరాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సురేష్, మండల పరిషత్‌లో ఎంపీడీవో కె.మాధవి, గ్రామపంచాయతీలో ఎంపీవో కిన్నెర యాకయ్య, పీఏసీఎస్‌లో చైర్మన్ సంపెట రాముగౌడ్, ఐకేపీలో ఏపీఎం వీరన్న జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

• కురవి తహసీల్ ఆఫీస్‌లో తహసీల్దార్ సునిల్ రెడ్డి, మండల పరిషత్‌లో ఎంపీడీవో వీరబాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గండ్రాతి సతీష్, కురవి జీపీలో పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం వహీద్, ప్రైమరీలో హెచ్ఎం ఉప్పలయ్య జెండాలను ఆవిష్కరించారు. సీపీఎం కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట అమరులకు నివాళులు అర్పించారు. జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, ఆకుల రాజు, మలేడి కోటయ్య, నల్లపు సుధాకర్, ఆమెడ నాగయ్య, ఎస్‌కె.మల్సూర్, గంధసిరి శ్రీనివాస్, మాలోతు కిషన్, కొండబత్తుల వెంకన్న, మనోహర్, కృష్ణ, కట్ల కృష్ణ, జ్యోతిబసు, పద్మ, మురళి పాల్గొన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు ఎస్వీఎన్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొంతం పెంటయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

• సీరోలు తహసీల్ ఆఫీస్‌లో తహసీల్దార్ శారద, పోలీస్‌స్టేషన్‌లలో ఎస్సై నగేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

కారు బోల్తాపడి ఒకరికి గాయాలు

కేసముద్రం, సెప్టెంబర్ 17 : కేసముద్రంస్టేషన్ బ్రహ్మంగారితండా సమీపంలో సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఉప్పరపల్లి మాజీసర్పంచ్ శ్రీరామోజు మహేశ్వరాచారికి చెందిన కారు అదుపుతప్పి బోల్తాపడింది. కేసముద్రం రైల్వేస్టేషన్‌లో బంధువులను తీసుకువచ్చేందుకు డ్రైవర్ సోమ మోహన్‌రెడ్డి ఈ కారులో వెళుతున్నాడు. ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి బోల్తా కొట్టడంతో మోహన్‌రెడ్డికి స్వల్పగాయాలయ్యాయి.

చెరువుగండికి మరమ్మతులు చేయించాలి

కేసముద్రం, సెప్టెంబర్ 17 : మండలంలోని ఉప్పరపల్లి ఊరచెరువుకు ఇటీవలె భారీ వర్షాలతో గండి పడడంతో నీరు వృథాగా పోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం గండిపడిన ప్రాంతాన్ని పలువురు రైతులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 1న భారీ వర్షాల కారణంగా చెరువుకు గండి పడిందని తెలిపారు. అప్పటి నుంచి గండిని పూర్తిగా పూడ్చకపోవడంతో నీళ్లు వృథాగా వెళ్లిపోతున్నాయని, చెరువు కింద పంటపొలాలకు సాగునీరు అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నీటిపారుదల శాఖాధికారులు స్పందించి గండి పడినచోట మరమ్మతులు చేయించాలని రైతులు ఆవుల మల్లయ్య, సుదగాని కృష్ణమూర్తి, విజేందర్, పబ్బతి కరుణాకర్, రవీందర్, ఎలబోయిన భద్రయ్య, సంతోష్, బండారు విజయ్ కోరారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

దంతాలపల్లి, సెప్టెంబరు 17 : పంచాయతీ కార్యదర్శులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో విక్రమ్ అన్నారు. మంగళవారం ఆయన రామానుజపురం, తూర్పుతండా గ్రామాల్లో పర్యటించారు. రానున్న స్థానిక ఎన్నికల సందర్భంగా వార్డులో మార్పులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో వార్డుల వారీగా ఓటరు జాబితను సిద్ధం చేసి జీపీలో బోర్డును ప్రదర్శించామన్నారు. ప్రజలు తమ ఓటరు లిస్టును చూసుకోవాలని కోరారు. కార్యదర్శులు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి కనీస సౌకర్యాలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో అప్సర పాషా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం


తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తొర్రూరు, సెప్టెంబరు 17 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం తొర్రూరు బస్టాండ్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు సోమేశ్వర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయం ముందు తెలంగాణ తల్లివిగ్రహం స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడాన్ని రాష్ట్ర సర్కార్ తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. నాయకులు బిందు శ్రీనివాస్, శ్రీనివాసరావు, మంగళపల్లి శ్రీనివాస్, కుర్ర శ్రీను, పాణి, ఆశయ్య, వెంకన్న, నాగరాజు, మాలిక్, రాములు, లింగన్న పాల్గొన్నారు.

తెలంగాణ ఆత్మాభిమానంపై దెబ్బ

• పెద్దవంగర : తెలంగాణ చరిత్ర, సంస్కృతితో ఎలాంటి సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టి తెలంగాణ ప్రజల ఆత్మాభిమానంపై దెబ్బకొట్టారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మాజీ పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వి.రామచంద్రయ్యశర్మ విమర్శించారు. ఉప్పరగూడెంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. శ్రీరాంసంజయ్, శ్రీరాంసుధీర్, దుంపల సమ్మయ్య, రఘు, హరీష్, వెంకట్రామయ్య, కృష్ణమూర్తి, గంగాధర్, వీరన్న, శ్రీను, బుజ్జి, పటేల్, సాయిలు, షర్ఫొద్దీన్, భిక్షపతి, శ్రీను, అశోక్, రాము, రవి, శంకర్, కొమురయ్య, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడి మృతి

కురవి, సెప్టెంబరు17 : రాజోలుకు చెందిన మత్స్య కారుడు ఎల్లబోయిన ఉపేందర్ (34) చెరువులో మునిగి మృతి చెందాడు. గ్రామస్థుల వివరాల ప్రకారం. గ్రామంలోని చెరువులో మత్స్యకారులు చేపలు పడుతుండడంతో ఉపేందర్ సైతం చేపలు పట్టేందుకువెళ్లాడు. వల వేస్తున్న క్రమంలో కాళ్లకు వలచుట్టుకోవడంతో చెరువులో పడి మునిగిపోయాడు. చుట్టుపక్కల మత్స్య కార్మికులు రక్షించే ప్రయత్నం చేయగా అప్పటికే ఉపేందర్ మృతి చెందాడు. మృతుడికి భార్య పద్మ, కుమారులు యశ్వంత్, ప్రభుచరణ్ ఉన్నారు. కురవి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఒకరి నేత్ర దానం.. అంధులకు చూపు

• లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి


ఉదయలక్ష్మి కుటుంబ సభ్యుల నుంచి నేత్రాల దానం అంగీకార పత్రాన్ని స్వీకరిస్తున్న లయన్స్‌క్లబ్ బాధ్యులు

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబరు 17 : ఒక్కరి నేత్రదానం ద్వారా ఇరువురి అందులకు చూపును ప్రసాదించవచ్చని లయన్స్ క్లబ్ మానుకోట శాఖ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్‌లో అనారోగ్యంతో మహిళా చెర్విరాల ఉదయలక్ష్మి (55) మంగళవారం మృతి చెందగా ఆమె కుటుంబసభ్యుల అనుమతితో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించి హైదరాబాద్ ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రికి పంపించారు. కార్యక్రమంలో రిజీనల్ చైర్మన్ రామసహాయం వెంకట్‌రెడ్డి, పీవీ ప్రసాద్, కొండపల్లి కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

'వేగంగా విద్యుత్ పునరుద్ధరణ పనులు'

నర్సింహులపేట, సెప్టెంబరు 17 : జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో వరద ఉధృతికి 2,192 విద్యుత్ స్తంభాలు, 312 ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమై సుమారు రూ. 5 కోట్లనష్టం వాటిల్లినట్లు జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేష్ తెలిపారు. కౌసల్యాదేవిపల్లి, జయపురం పరిధిలోని ఆకేరు వాగు పరీవాహక ప్రాంతంలో మంగళవారం పర్యటించారు. వరద ఉధృతికి కొట్టుకుపోయిన విద్యుత్ స్తంభాలు, డీటీఆర్లను పరిశీలించారు. జరిగిన నష్టాన్ని స్థానిక రైతులు, ఏఈ పాండునాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఈ మాట్లాడారు. నెల్లికుదురు, నర్సింహులపేట, చిన్నగూడూరు, మరిపెడ, బయ్యారం, గార్ల, మహబూబాబాద్, కొత్తగూడ మండలాలతో కలిపి జిల్లాలో 2,192 విద్యుత్ స్తం భాలు, 312 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు వరదలకు కొట్టుకుపోగా 83 గ్రామాల్లో పాక్షికంగా, 55 గ్రామాల్లో అధికంగా నష్టం జరిగిందన్నారు. 312 డీటీఆర్లల్లో 230 మరమ్మతు చేసి పునరుద్ధరించగా ఇంకా 82 రిపేరు చేయాల్సి ఉందన్నారు. కౌసల్యాదేవిపల్లి, జయపురం, రామన్నగూడెం గ్రామాల పరిధిలో 7 డీటీఆర్లు, 70కి పైగా విద్యుత్ స్తంభాలు పునరుద్ధరించినట్లు తెలిపారు. మరో వారంరోజుల్లో మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. డీఈ మధుసూదన్, ఏఈ పాండునాయక్, లైన్‌మన్ మంగీలాల్, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

కొత్తగూడ, సెప్టెంబరు 17 : విశ్వకర్మ జయంతిని విశ్వబ్రహ్మణులు కొత్తగూడలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కంచెర్ల సత్యం జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి బ్రహ్మం, కట్లోజు వెంకట్‌నారాయణచారి, కటకం రవీంద్రచారి, నామోజు కృష్ణాచారి, సత్యం, కృష్ణ, రాజు, భిక్షపతి పాల్గొన్నారు.


విశ్వకర్మ జయంతి నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు

అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలం

• బీజేపీ రాష్ట్ర నాయకుడు లింగాల సుధీర్‌రెడ్డి



గూడూరు, సెప్టెంబరు 17 : తెలంగాణను పదేళ్లు పాలించిన బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో విఫలం చెందాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు లింగాల సుధీర్‌రెడ్డి విమర్శించారు. మదనాపురంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల కోసం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ఆచారణత్మకంగా అమలు చేయడం లేదన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్‌ప్రభుత్వం సంక్షేమపథకాల పేరుతో ప్రజలను నయవంచనకు గురిచేసిందని చెప్పారు. అందుకే ఆ పార్టీని ప్రజలు ఓడించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కొత్త ఒరవడి సృష్టించాలని, పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఏఐఎఫ్‌టీవో ఉపాధ్యక్షురాలిగా గీత



మహబూబాబాద్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 17 : అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్‌టీవో) ఉపాధ్యక్షులుగా మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర మహిళా అసోసియేట్ ప్రెసిడెంట్ గీత ఎన్నికయ్యారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నోలో మంగళవారం జరిగిన అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య జాతీయస్థాయి కౌన్సిల్‌లో తెలంగాణ రాష్ట్రం నుంచి ఏఐఎఫ్‌టీవో జాతీయ ఉపాధ్యక్షులుగా గీత ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, గీతఎన్నికల పట్ల పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంకా బద్రినారాయణ, సతీష్‌రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, రాంజీనాయక్ హర్షం వ్యక్తం చేశారు.

బయటపడిన అభయాంజనేయస్వామి విగ్రహం

• మంగలికాలనీలో ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు


అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న బీఆర్ఎస్ యూత్ నేత రామరాజు యాకన్న, కాలనీ వాసులు

మహబూబాబాద్‌టౌన్, సెప్టెంబరు 17 : మహబూబాబాద్ పత్తిపాక శివారు మంగలికాలనీలో మంగళవారం అభయాంజనేయస్వామి విగ్రహం బయట పడింది. గణపతి నవరాతిర ఉత్సవాలు ముగియడంతో మంగలికాలనీలో వినాయక విగ్రహం ఏర్పాటు చేసి మండపాన్ని తొలగించి, శుభ్రం చేస్తుండగా, విగ్రహం కన్పించింది. పూర్తిగా తవ్వి అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని బయటకు తీసి అదే ప్రాంతంలో ఏర్పాటు చేసి పసుపు, కుంకుమ చల్లి పూజలు చేశారు. కాలనీవాసులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ యూత్ నాయకులు రామారాజు యాకన్నతో పాటు పలువురు విగ్రహం వద్ద పూజలు చేశారు.

'తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు'

పెద్దవంగర, సెప్టెంబరు 17 : మండలంలోని చిట్యాల గ్రామంలో శ్మశానవాటిక స్థలం ఆక్రమణకు సంబంధించి తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని గ్రామానికి చెందిన రావుల తిరుమల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చిట్యాలలో 596/ఏ సర్వేనెంబర్‌లో 2.20 గుంటల భూమికి పట్టా ఉందన్నారు. శ్మశానవాటిక స్థలం తన ఆధీనంలో లేదని, ఆ స్థలానికి తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. మరోసారి ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరంగా ముందుకు వెళ్తానని తిరుమల్‌రెడ్డి తెలిపారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత : ఎస్సై


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై సతీశ్‌గౌడ్

మరిపెడ, సెప్టెంబరు 17 : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎస్సై బోలగాని సతీశ్ గౌడ్ అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోనిఆర్ఎస్ ప్లాజా దగ్గర వినాయక మండపాన్ని సందర్శించి గణేశుడికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రేసు సత్తిరెడ్డి-సునీత దంపతులు, కొంపెల్లి సురేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఉల్లి శ్రీనివాస్, పాముల సురేశ్, రాంబాబు, దూగుంట వెంకన్న, గండి సత్యనారాయణ, దోమల శ్రీను, సాగర్, జీఎస్ రెడ్డి, యాదగిరి, కే విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదంలో తండ్రి, కూతురు ఆత్మహత్యాయత్నం

• జిల్లా ఆస్పత్రిలో చికిత్స


జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తండ్రీకూతుళ్లు అంగోతు రాము, జ్యోతి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబరు 17 : భూ వివాదంలో తండ్రి, కూతురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన తూర్పుతండాలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం. తూర్పుతండాకు చెందిన గిరిజన రైతు అంగోతు రాముకు ఇద్దరు కుమార్తెలు సంతానం. అతడికి మూడెకరాల 20 గుంటల భూమి ఉంది. తన అవసరాల నిమిత్తం 2011 సంవత్సరంలో మాధవపురం గ్రామానికి నూకల యాదగిరి (లేటు) రేణుక దంపతులకు 3 ఎకరాల 9 గుంట భూమిని విక్రమించాడు. మిగిలి ఉన్న 11 గుంటల భూమిని కూడా యాదగిరి దంపతులు రాముకు తెలియకుండా గత మూడేళ్లక్రితం పట్టా చేయించుకున్నారు. అప్పటి నుంచి రాము, యాదగిరి దంపతుల మధ్య తరుచుగా గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 16న 11గుంటల భూమిని రాము ట్రాక్టర్‌తో దున్నించాడు. మంగళవారం రోజులు మిర్చితోటను నాటేందుకు వెళ్లగా నూకల యాదగిరి భార్య రేణుకతో పాటు మరో 20 మంది రైతు రాముపై దాడిచేసేందుకు యత్నించారు. దీంతో మనస్థాపానికి గురైన ఆయన భూమి వద్దనే పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. రాము కూతురు మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామానికి చెందిన భూక్య జ్యోతి రెండురోజుల క్రితం తూర్పుతండాకు వచ్చింది. తండ్రి పురుగుల మందుతాగడంతో అక్కడే ఉన్న కూతురు జ్యోతి సైతం తనపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో అక్కడే ఉన్న తల్లి బుజ్జి బంధువులతో కలిసి తండ్రి, కూతురును చికిత్స నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స నందిస్తున్నారు. ప్రస్తుతం వార్దిద్దరి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

నల్ల లింగయ్య సేవలు మరువలేనివి

• సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య


లింగయ్య సంతాప సభలో మాట్లాడుతున్న నాగయ్య

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు17 : ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన విశ్రాంత మండల విద్యాధికారి నల్ల లింగయ్య సేవలు మరువలేనివని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య కొనియాడారు. మహబూబాబాద్ పట్టణంలోని హస్తినాపురం కాలనీలో మంగళవారం దివంగత లింగయ్య సంతాపసభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన నాటి నుంచి పదవీ విరమణ వరకు విద్యార్థుల అభ్యున్నతితో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన లింగయ్య ఉపాధ్యాయలోకానికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఘనపురపు అంజయ్య, మల్లారెడ్డి, సంకా బద్రినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎవరికి వారే!

(3వ పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాదారపు నాగరాజు, గుగులోతు విజయ్, మౌనిక, నందిని, లిఖిత, ఇమామ్ పాల్గొన్నారు.

• మహబూబాబాద్ మండలం మాధవాపురంలో సీపీఎం మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి ఆధ్వర్యంలో సాయుధ పోరాట అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చేపూరి గణేష్, సమ్మయ్య, భద్రయ్య, బ్రహ్మం, శ్రీను, లింగయ్య, యాకన్న, సహదేవ్ పాల్గొన్నారు.

ఎస్పీ ఆఫీస్‌లో వేడుకలు..

• జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్ ఆవిష్కరించారు. తొలుత పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

• మునిసిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కమిషనర్ నోముల రవీందర్, మేనేజర్ శ్రీధర్, కౌన్సిలర్లు ఎడ్ల వేణు, మార్నేని శ్రీదేవి, విజయలక్ష్మి, నిమ్మల శ్రీను, దండెబోయిన బుజ్జి వెంకన్న, దౌలాగర్ శంకర్, శివ పాల్గొన్నారు.

• జిల్లా పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ జడ్పీ సీఈవో నర్మద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అధికారులు ప్రభాకర్, అఫీజ్, రాధిక, నిర్మల, తిరుమల్‌రావు, వీరన్న, శ్రీరాం, సాయి, రాణాప్రతాప్‌సింగ్, బుచ్చయ్య పాల్గొన్నారు.

• మండల పరిషత్ కార్యాలయంలో మండలప్రత్యేక అధికారి, ఆర్డీవో ఆలివేలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో రఘుపతిరెడ్డి, సూపరింటెంట్ రాధిక, ఇమామ్, ఏపీవో రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

• మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భగవాన్‌రెడ్డి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.డిటీ నాగరాజు, ఆర్ఐ కృష్ణప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

• మహబూబాబాద్ రైతు వేదికలో మండల వ్యవసాయాధికారి ఎన్.తిరుపతిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా మండల విస్తీర్ణ అధికారులు రంజిత, సరిత, సాయిప్రకాష్ పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్‌లో కార్యదర్శి శంషీర్ జాతీయ జెండాను ఆవిష్కరించగా సూపర్‌వైజర్ రమేష్, పలువురు వ్యాపారులు, పాల్గొన్నారు.